అక్టోబర్ 19, 2016

## ద తుంకూర్ వీరశైవ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, తుంకూర్, కర్ణాటకకు జరిమానా విధించిన భారతీయ రిజర్వ్ బ్యాంక్

భారతీయ రిజర్వ్ బ్యాంక్ తనకు బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949లోని సెక్షన్ 47 A (1) (b) రెడ్ విత్ సెక్షన్ 46 (4) ద్వారా సంక్రమించిన (సహకార బ్యాంకులకు వర్తించే) అధికారాలను అనుసరించి, గత ఏడాది లాభాలలో 1 శాతం మించి డొనేషన్లు ఇవ్వడాన్ని నిషేధిస్తూ ఏప్రిల్ 11, 2005న జారీ చేసిన సర్క్యులర్ లోని మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు గాను మరియు వ్యక్తులు కాకుండా ఇతరులు అకౌంట్లు తెరిచే విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుపుతూ జులై 1, 2015 న జారీ చేసిన మాస్టర్ సర్క్యులర్ లోని సబ్ పేరా (iv) (d), 3.2.2.1 (B) లో ఉన్న KYC/AML మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు గాను ఆ బ్యాంకుపై రూ.10 లక్షలు (పది లక్షల రూపాయలు మాత్రమే) నగదు జరిమానా విధించింది.

భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆ బ్యాంకుకు షోకాజ్ నోటీసులు జారీ చేయగా, దానికి ఆ బ్యాంకు రాతపూర్వకంగా సమాధానం ఇవ్వడం జరిగింది. ఈ కేసులోని వాస్తవాలను, బ్యాంకు ఇచ్చిన జవాబును పరిశీలించిన పిమ్మట, ఆ బ్యాంకు నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారణకు వచ్చిన రిజర్వ్ బ్యాంక్ జరిమానా విధిస్తున్నట్లు ప్రకటించింది.

అజిత్ ప్రసాద్

ప్రెస్ రిలీజ్ : **2016-17/971** సహాయ సలహాదారు